RNI No.: TELTEL/2023/90269

# తెలంగాణ షాన్

ప్రతి పదం ప్రజల పక్షం

తెలుగు దిన పత్రిక

TELANGANA SHAAN

Telugu Daily

Malkajgiri | Volume: 3 Issue: 34 | Friday, May 9, 2025 | Editor: RAMANCHARLA SRIKANTH | Pages: 4 | Rs. 4/-

మల్కాజిగిరి | సంపుటి : 3 సంచిక : 34 | శుక్రవారం, మే 9, 2025 | ఎడిటర్: రామన్‌చర్ల శ్రీకాంత్ | పేజీలు : 4 | వెల : రూ.4 /-

విలేకరులు కావలెను

తెలంగాణ షాన్

తెలుగు దినపత్రిక


నందు రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ ఇన్చార్జ్‌లు
మండలాల వారిగా విలేకరులు కావలెను

ఆసక్తి గల యువతీ యువకులు

సంప్రదించవలసిన మొబైల్
నెంబర్: 99637 08331

## మరిన్ని సైనిక దాడులు చేస్తాం...

# పాకిస్తాన్ కు రాజ్ నాథ్ వార్నింగ్



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌కు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మరో వార్నింగ్ ఇచ్చారు. దేశ భద్రతే తమకు ముఖ్యమని, దాడులకు ప్రతిదాడులు తప్పవని హెచ్చరించారు. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని.. మరిన్ని సైనిక దాడులకు సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.పిఒకెలో ఉగ్రవాదులను వేటాడుతున్నామని.. రెచ్చగొడితే..చూస్తూ ఊరుకోమని.. దాడులు చేసేందుకు భారత సైన్యం పూర్తిగా సిద్ధంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. తాము ఎల్లప్పుడూ చాలా సంయమనంతో బాధ్యతాయుతంగా వ్యవహరించామని... చర్చల ద్వారా సమస్యల పరిష్కరాన్ని తాము నమ్ముతామని, కానీ.. తమ సహనాన్ని పరీక్షించవద్దని.. అలా చేయడానికి ప్రయత్నిస్తే, వారు ఆపరేషన్ సిందూర్ లాంటి బలమైన ప్రతిస్పందనను ఎదుర్కోవాల్సిందేనని వార్నింగ్ ఇచ్చారు. కాగా, ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిస్పందనగా ఇస్లామాబాద్.. భారతదేశంలోని 15 సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు ప్రయత్నించింది. దీంతో గురువారం భారత ఆర్మీ.. పాకిస్తాన్‌లోని పలు ప్రాంతాలలో వైమానిక రక్షణ రాడార్‌లను లక్ష్యంగా చేసుకుని లాహోర్‌లో డిఫెన్స్ వ్యవస్థను ధ్వంసం చేసింది.

## సరిహద్దులో...

# టెన్షన్.. టెన్షన్..


## రంగంలోకి యుద్ధ విమానాలు

**శ్రీనగర్:** ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్– పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. డ్రోన్స్ తో భారత్ పై దాడులకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోంది. పాక్ దాడులను భారత ఆర్మీ తిప్పికొడుతోంది. రంగంలోకి దిగిన భారత యుద్ధవిమానాలు.. గగనతలంలో నిరంతరం గస్తీ కాస్తున్నాయి. అలాగే, మిసైల్ డిఫెన్స్ వ్యవస్థలను కేంద్రం యాక్టివేట్ చేసింది. మరోవైపు, నియంత్ర రేఖ వెంబడి పాక్ సైన్యం కాల్పులకు తెగబడుతోంది. ఈ క్రమంలో పాక్ సరిహద్దు రాష్ట్రాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నారు. సరిహద్దు దగ్గర అనుమానాస్పదంగా కనిపిస్తే కాల్చివేసేలా భారత ఆర్మీ ఉన్నతాదికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మే 9 వరకు సరహద్దు ప్రాంతాలైన జోధ్‌పూర్, బికనేర్,



కిషన్‌ఘర్ విమానాశ్రయాల మూసివేస్తున్నట్లు తెలిపారు. పంజాబ్ సరిహద్దులోని ఆరు జిల్లాల్లో పాఠశాలల మూసివేశారు.

## 100 మంది ఉగ్రవాదులు హతం: రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ అధ్యక్షతన అఖిలపక్షం సమావేశమైంది. ఈ సమావేశానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోపాటు కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, విపక్ష నేతలు హాజరయ్యారు. దాదాపు గంటన్నరపాటు సాగిన అఖిలపక్ష భేటీలో.. ఆపరేషన్ సిందూర్, సరిహద్దు భద్రతా వివరాలను రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్‌లో కనీసం 100 మంది ఉగ్రవాదులు చనిపోయి ఉంటారని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఆపరేషన్ కొనసాగుతోందని తెలిపారు. ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వానికి అన్ని రకాలుగా సహకరిస్తామని ఖర్గే చెప్పారు.

## ఎపిలో ఎల్‌జి సిటి ఏర్పడేలా చేయాలి: నారా లోకేష్



**అమరావతి:** ఎపి ఆర్థిక చరిత్రలో ఇది నిలిచిపోయే అంశం అని ఎపి మంత్రి నారా లోకేష్ అన్నారు. ఎల్ జి రూ.5,000 కోట్లతో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమ ఎపికి మరిన్ని పెట్టుబడులు పెట్టే నమ్మకాన్ని తెచ్చిందని లోకేష్ చెప్పారు. శ్రీ సిటీలో ఎల్ జి సంస్థ భూమి పూజలో లోకేష్ పాల్గొన్నారు. అంతర్జాతీయ స్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్ జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్ కు లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ రోజు ఎల్ జీ యూనిట్ కు మాత్రమే కాదు– ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం పునాదులు వేస్తున్నామని ప్రకటించామన్నారు. ఎల్ జి తమ సిస్టర్ సంస్థలను కూడా ఏర్పాటు చేసి, ఎపిలో ఎల్ జి సిటీ ఏర్పడేలా చేయాలని సూచించారు. తిరుపతిలో అంతర్జాతీయ విమానయానం పెరిగేలా చేస్తామని లోకేష్ పేర్కొన్నారు.

## జగన్‌కు ఆ విషయంలో మనసు రావడం లేదు: గొట్టిపాటి



**అమరావతి:** సొంత మీడియా ద్వారా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఎపి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. ఆపరేషన్ సింధూర్ కు ఎపి ప్రభుత్వం పూర్తి మద్దతు అని గొట్టిపాటి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎపి బాగుకోసం వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి కు మనసు రావడం లేదని విమర్శించారు. యాక్సిస్ రెన్యూవబుల్ ఎనర్జీ– బ్రూక్ ఫీల్డ్ ఒప్పందంతో ప్రజలకు లబ్ధి చేకూరుతుందని అని అన్నారు. వైసిపి ప్రభుత్వం పీక్ అవర్స్ లో యూనిట్ కు రూ. 9.38లకు విద్యుత్ కొనుగోలు చేసిందని చెప్పారు. పీక్ అవర్స్ లోనూ రూ.4.60 కే తమ ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు చేస్తోందని తెలియజేశారు. జగన్ ప్రభుత్వం యూనిట్ విద్యుత్ ను..రూ.5.12కు కొనేందుకు ఒప్పందం చేసుకుందని గొట్టిపాటి రవికుమార్ విమర్శలు గుప్పించారు.

## పాక్ ఆర్మీ కేంద్రాలపై డ్రోన్ లతో భారత్ దాడి...

# గగనతల రక్షణ వ్యవస్థ పూర్తిగా ధ్వంసం



**న్యూఢిల్లీ :** ఆపరేషన్ సిందూర్ వన్ ముగిసి 24 గంటలు గడవక ముందే సిందూర్ 2 ఆపరేషన్ కు తెరలేపింది భారత్.. మొదటి ఆపరేషన్ లో ఉగ్రస్థావరాలు ధ్వంసంగా ముందుకు ఆర్మీ ఈసారి తమ టార్గెట్ లను పాక్ లోని ఆర్మీ క్యాంప్ లపై పెట్టింది.. భారత్ లోని 15 నగరాల్లో దాడులకు పాక్ యత్నించింది.. గత అర్ధరాత్రి నుంచి భారత్ పైకి మిసైల్స్‌ను ప్రయోగించింది. అయితే .. భారత్ రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ వాటిని సమర్థంగా అడ్డుకుంది. మధ్యలోనే వాటన్నింటిని కూల్చి వేసింది. వాటి శిధిలాలు కొన్ని పాకిస్తాన్‌లో పడగా మరికొన్ని భారత్ సరిహద్దులలో పడ్డాయి. చైనాకు చెందిన బీవీఆర్ మిసైల్స్‌తో జమ్మూ, శ్రీనగర్, అమృత్సర్, పఠాన్ కోట్, బటిండా, లుథియానా, జలంధర్, చండీగఢ్, అవంతిపుర, భుజ్, ఫలోడి పాటు పలు నగరాలపై దాడులకు పాక్ యత్నించిందని ఆర్మీ వెల్లడించింది. అయితే.. వాటన్నింటికి కూల్చవేశామని తెలిపింది. దీనికి ప్రతిగానే త్రివిధ దళాలు సిందూర్ 2కి రంగంలోకి దిగాయి.. ఇజ్రాయేల్ నుంచి కొనుగోలు చేసిన అత్యాధునిక హరూప్ డ్రోన్ లను రంగంలోకి దించింది.. కరాచీ, లాహోర్, సియోల్ కోట్, సహా ఇతర ప్రధాన నగరాలపై దాడి చేసి పాక్ కు చుక్కలు చూపిస్తోంది. పాక్ దాడులను తిప్పికొడుతూ భారత్ భారీగా ఎదురుదాడులు చేస్తోంది. లహోర్ లోని పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్‌పై చేసిన దాడిలో ఏకంగా అర్మీ గగనతల రక్షణ వ్యవస్థ మొత్తం తుడుచుపెట్టుకుపోయింది. చైనా నుంచి HQ-9 రక్షణ వ్యవస్థను పాక్ కొనుగోలు చేసింది.. ఈ వ్యవస్థ ఏకంగా రూ.1600 కోట్లు.. మొత్తం భారత్ డ్రోన్ దెబ్బతో సర్వనాశనం అయింది.. లాహోర్, కరాచీ ఇంకా పాకిస్థాన్ లోని ఇతర ప్రదేశాలలో భారత్ వరుస డ్రోన్ దాడులు నిర్వహించిందని పాకిస్తాన్ సైన్యం ధృవీకరించింది.. ఇస్లామాబాద్ మినహా అన్ని ప్రధాన నగరలోని ఆర్మీ బేస్ లపై దాడులు చేసినట్లు భారత్ ప్రకటించింది.. ఒక డ్రోన్ దాడితో రావల్పిండిలోని క్రికెట్ స్టేడియం ధ్వంసమైంది.

## ఆపరేషన్ సిందూర్.. ఐసి -814 ఎయిర్ ఇండియా విమాన హైజాక్ సూత్రధారి హతం




**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సిందూరులో ఐసి –814 ఎయిర్ ఇండియా విమాన హైజాక్‌కు ప్రధాన సూత్రధారి అయిన అబ్దుల్ రవూఫ్ అజార్ ను మట్టుబెట్టినట్లు భారత అధికార వర్గాలు వెల్లడించాయి. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సాయుధ దళాలు.. ఆపరేషన్ సిందూర్ పేరుతో జైష్–ఎ–మొహమ్మద్, లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్‌లకు సంబంధించిన ఉగ్రస్థావరాలపై విరుచుకపడ్డాయి. ఈ దాడుల్లో దాదాపు 100 మంది ఉగ్రవాదులు మరణించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. భారత ఆర్మీ జరిపిన దాడుల్లో జైషే చీఫ్ మసూద్ అజార్ కుటుంబానికి చెందిన 14 మంది మృతి చెందారు. ఇందులో అతని తమ్ముడు, జైషే ముఖ్య కమాండర్ అయిన అబ్దుల్ రవూఫ్ అజార్ ఉన్నాడు. భారత్ దాడుల్లో మొదట తీవ్రంగా గాయపడిన రవూఫ్.. తర్వాత మరణించినట్లు తెలుస్తోంది. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలలో కీలక పాత్రధారిగా ఉన్న రవూఫ్.. భారతదేశం మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులలో ఒకడు. అబ్దుల్ రవూఫ్ అజార్‌ను ఐక్యరాజ్యసమితి, అమెరికా ఇప్పటికే అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించాయి. కాగా, 24 ఏళ్ల వయసులోనే రవూఫ్ అజార్.. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసి –814 హైజాక్‌కు కీలక పాత్ర పోషించాడు. తన సోదరుడు, మసూద్ అజార్ ను భారత్ జైలు నుంచి విడుదల చేసేందుకు.. రవూఫ్, ఎయిర్ ఇండియా విమానాన్ని హైజాక్ చేశాడు. అప్పటి నుండి, భారతదేశంలో జైషే ఉగ్రవాద గ్రూప్ నిర్వహించిన ప్రతి పెద్ద దాడి వెనుక అతను ఉన్నాడు. జమ్మూ కాశ్మీర్ శాసనసభ, భారత పార్లమెంటుపై 2001 ఫిదాయీన్ దాడులు, 2016 పఠాన్‌కోట్ వైమానిక స్థావరంపై దాడి, అలాగే నగ్రోటా, కథువాలో సైనిక శిబిరాలపై దాడులు వెనుక కూడా అతని హస్తం ఉంది. అలాగే, 40 మంది సిఆర్‌పిఎఫ్ సిబ్బందిని బలిగొన్న 2019 పుల్వామా ఆత్మాహుతి బాంబు దాడితో కూడా అతనికి సంబంధం ఉంది.

## నిరంతరంగా ఉచిత విద్యుత్ అందిస్తున్నాం: భట్టి



**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఉద్యోగుల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం ముందుంటుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారని భట్టి చెప్పారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రూ. 7 లక్షల కోట్లు అప్పులు చేసిన ఉద్యోగాలు, జీతాలు ఇవ్వలేదని విమర్శించారు. నిరంతరంగా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలియజేశారు. రూ. 9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసంతో నిరుద్యోగులను ఆదుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రజలకు సంక్షేమం అందించినట్లే ఉద్యోగులను కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. రేవంత్ రెడ్డి ఉద్యోగులను అభ్యసించారని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోమని సిఎం విజ్ఞప్తి చేశారని భట్టి స్పష్టం చేశారు.

## ఆ స్కామ్‌లో విజయవాడ పాలేరు కూడా ఉన్నారు: కేశినేని శివనాథ్



**అమరావతి:** విజయవాడ పాలేరుకు చాలా కంపెనీలు ఉన్నాయని కేశినేని శివనాథ్ ఆరోపణలు చేశారు. మాజీ ఎంపి కేశినేని నాని చేసిన ఆరోపణపై టిడిపి ఎంపి కేశినేని శివనాథ్ రీకౌంటర్ ఇచ్చారు. వాటి గురించి కూడా నిగ్గు తేలిస్తే బాగుంటుందని, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితో రాజ్ కేసిరెడ్డికి సాన్నిహిత్యం ఉందని, అందుకే రాజ్ కేసిరెడ్డిని దూరంగా పెట్టారని స్పష్టం చేశారు. ఎపిలో రూ.3200కోట్ల విలువైన లిక్కర్‌స్కామ్ జరిగిందని శివనాథ్ ఆరోపణలు చేశారు. తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్నవ్యక్తే ప్రధాన సూత్రధారి అని, ఆ ప్యాలెస్‌లో రాజ్‌తో సహా నలుగురికే ఎంట్రీ ఉంటుందని ఎద్దేవా చేశారు. తనపై వచ్చిన ఆరోపణలపై సిబిఐ విచారణకు సిద్ధంగా ఉన్నానని చిన్ని సవాల్ విసిరారు. 24 గంటల సమయం ఇస్తున్నానని తనపై వచ్చిన ఆరోపణలు నిరూపణ చేయాలని జగన్ మోహన్ రెడ్డికి ఛాలెంజ్ చేశారు. లిక్కర్ స్కామ్ లో సిబిఐ విచారణకు జగన్ సిద్ధంగా ఉన్నారని సవాల్ విసిరారు. ఈ స్కామ్ లో కృష్ణ మోహన్ రెడ్డి, గోవిందప్ప, ధనుంజయ రెడ్డితో సహా విజయవాడ పాలేరు కూడా ఉన్నాడని శివనాథ్ తీవ్రమైన ఆరోపణలు చేశారు.

# తెలంగాణ షాన్

## సంపాదకీయం

### అనారోగ్యాన్ని'కొని' తెచ్చుకోవద్దు...!

మండు వేసవికాలం. రంగురంగుల మామిడి పండ్లతో మార్కెట్లు కళకళలాడు తుంటాయి. "పళ్లల్లో రారాజు" అని ముద్దుగా పిలుచుకునే ఈపండు కోసం అందరూ ఎదురుచూస్తుంటారు. అయితే, ఈమధ్యకాలంలో "అంతా మాయాబజార్" అన్న చందంగా, సహజ సిద్ధంగా కాకుండా కృత్రిమ పద్ధతుల్లో మామిడి పండ్లను త్వరగా పండించేస్తున్నారు. ఇలాంటి "పైపూతలు" పూసిన పండ్ల వల్ల ప్రజల ఆరోగ్యం ఆగమవుతున్నదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మార్కెట్‌కు వచ్చిన మామిడి పండ్లు మంచివా? లేదంటే కృత్రిమంగా పండించినవా? వాటిని ఎలా గుర్తించాలన్న విషయంలో ప్రజలకు సరైన అవగాహన లేదు. దీంతో అనారోగ్యాన్ని 'కొని'తెచ్చుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో బంగనపల్లి, నీలం, రసం, తోతాపురి, బేనిషన్ వంటి రకాలకు మంచి పేరుంది. కానీ, నాసిరకం పండ్లను గుర్తించక అనారోగ్యం బారినపడుతున్నారు. మామిడి కాయలను "నిమిషాల్లో నిప్పులు కక్కేలా" పండించడానికి వ్యాపారులు ఎక్కువగా వాడుతున్న రసాయనం కార్బైడ్, దీనినే కాల్షియం కార్బైడ్ అని కూడా అంటారు. ఇది చూడటానికి పైకి మెత్తగా లోపల వెన్నపూస అన్నట్లు తెల్లగా లేదా బూడిద రంగులో ఉంటుంది. ఈ కార్బైడ్‌ను మామిడి కాయల మధ్యలో పెట్టి నీళ్లు చల్లితే చాలు, అగ్గి రాజుకున్నట్టు ఎసిటిలీన్ అనే వాయువు విడుదలవుతుంది. ఇది సహజంగా పండ్లు పండడానికి కారణమయ్యే ఇథిలీన్ వాయువును పోలి ఉన్నప్పటికీ, అసలు సిసలైంది కాదు, అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. కొంతమంది వ్యాపారులు తక్కువ ఖర్చు ఎక్కువ లాభం అనే సూత్రంతో నిషేధిత రసాయనమైన ఇథిఫోన్‌ను కూడా అధిక మోతాదులో వాడుతున్నారు. ఈ రసాయనాన్ని మామిడి పండ్లు ముగ్గేందుకు ప్రత్యక్షంగా ఉపయోగించడానికి అనుమతి లేదు. ఇది కూడా ఇథిలీన్‌ను విడుదల చేస్తుంది, కానీ దీని అధిక వినియోగం పండ్ల నాణ్యతనుమట్టి కొట్టేలా చేస్తుంది, ఆరోగ్యానికి 'చేటు చేస్తుంది. ఇథిఫోన్‌ను పొడి రూపంలో చిన్న సాచెట్‌లలో ప్యాక్ చేసి పండ్లతో నేరుగా సంబంధం లేకుండా ఉపయోగించవచ్చు. ఈ సాచెట్‌లు ఇథిలీన్ గ్యాస్‌ను విడుదల చేస్తాయి. తద్వారా పండ్లు పండుతాయి. అయితే, ఇథిఫోన్‌ను నేరుగా పండ్లపై చల్లడం లేదా అధిక మోతాదులో ఉపయోగించడం ఆహార భద్రత ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఎఐ) నిబంధనలకు విరుద్ధం. ఎఫ్ఎస్ఎస్ఎఐ చట్టాల ప్రకారం కాకుండా విరుద్ధంగా వీటిని వాడితే "మూల్యం చెల్లించక తప్పదు". ఈ విషయంలో కోర్టులు కూడా కాల్షియం కార్బైడ్ వాడకాన్ని తీవ్రంగా పరిగణించాయి. ఢిల్లీ హైకోర్టు దీన్ని విషం ఇవ్వడం తో సమానమని "తీర్పు చెప్పింది". ఇతర రాష్ట్రాల కోర్టులు కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించాయి. కార్బైడ్, ఇథిఫోన్ వంటివాటితో పండించిన మామిడి పండ్లను తింటే ఆరోగ్యం గుల్లనే అవుతుంది. కార్బైడ్‌లో ఆర్సెనిక్, ఫాస్పరస్ వంటి విషపు కుంపట్లు ఉంటాయి. వీటి ప్రభావంతో తలనొప్పి, కళ్లు తిరగడం, వికారం, వాంతులు, కడుపు నొప్పి, అతిసారం వంటి సమ స్యలు చుట్టుముడతాయి. దీర్ఘకాలికంగా ఇది నాడీ వ్యవస్థను కుప్పకూల్చే ప్రమాదం ఉంది. గర్భిణులు, పిల్లలపై దీని ప్రభావం ఉంటుంది. ఇంకా చర్మంపై దద్దుర్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కడుపులో మంట వంటి ఇబ్బందులు కూడా ఉంటాయి. ఇది కాలేయం, మూత్రపిండాలపై ప్రభావం చూపుతుంది.దీన్ని గుర్తించేదెలా?అన్న సందేహం ఎవరికైనా వస్తుంది. సహజంగా పండిన పండ్లు ఒకే రంగులా ఉండదు, అక్కడక్కడ కొద్దిగా ఆకుపచ్చగా ఉంటాయి. కృత్రిమంగా పండించినవి మాత్రం మెరుగు పెట్టినట్టు ఒకే రంగులో మెరిసిపోతుం టాయి. సహజ పండ్లకు నోరూరించే తీయటి వాసన ఉంటుంది, కానీ వీటికి అంత వాసన ఉండదు, లేదా రసాయనాల ముక్కు చీదుకునే వాసన వస్తుంది. సహజ పండ్లు మెత్తగా ఉంటే, కృతిమపండ్లు పైకి మెత్తగా ఉన్నా లోపల రాయిలా గట్టిగా ఉంటాయి. కొన్నిసార్లు వాటిపై నల్లటి మచ్చలు కూడా కనిపిస్తాయి.రుచిలో కూడా తేడా ఉంటుంది, సహజ పండ్లు పూర్తిగా తియ్యగా ఉంటే, వీటికి రుచి అంతగా ఉండదు లేదా పుల్లగా అనిపించవచ్చు. ఒకవేళ మీరు పొర పాటున ఇలాంటి పండ్లను కొంటే, వాటిపై ఉండే రసాయనాలను కొంత వరకు తగ్గించడానికి నీటితో బాగా కడగడం, ఉప్పు నీటిలో, వెనిగర్ లేదా బేకింగ్ సోడా ద్రావణంలో నానబెట్టడం వల్ల ఉపరి తలంపై ఉండే రసాయనాలు కొంత వరకు పనిచేస్తా యి. ఈ రసాయనాన్ని మామిడి పండ్లు ముగ్గేందుకు ప్రత్యక్షంగా ఉపయోగిం చడానికి అనుమతి లేదు. ఇది కూడా ఇథిలీన్‌ను విడుదల చేస్తుంది, కానీ దీని అధిక వినియోగం పండ్ల నాణ్యతనుమట్టి కొట్టేలా చేస్తుంది, ఆరోగ్యానికి 'చేటు చేస్తుంది. ఇథిఫోన్‌ను పొడి రూపంలో చిన్న సాచెట్‌లలో ప్యాక్ చేసి పండ్లతో నేరుగా సంబంధం లేకుండా ఉ పయోగించవచ్చు. ఈ సాచెట్‌లు ఇథిలీన్ గ్యాస్‌ను విడుదల చేస్తాయి. తద్వారా పండ్లు పండుతాయి. అయితే, ఇథిఫోన్‌ను నేరుగా పండ్లపై చల్లడం లేదా అధిక మోతాదులో ఉపయోగించడం ఆహార భద్రత ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఎఐ) నిబంధనలకు విరుద్ధం. ఎఫ్ఎస్ఎస్ఎఐ చట్టాల ప్రకారం కాకుండా విరుద్ధంగా వీటిని వాడితే "మూల్యం చెల్లించక తప్పదు". ఈ విషయంలో కోర్టులు కూడా కాల్షియం కార్బైడ్ వాడకాన్ని తీవ్రంగా పరిగణించాయి. ఢిల్లీ హైకోర్టు దీన్ని విషం ఇవ్వడం తో సమానమని "తీర్పు చెప్పింది". ఇతర రాష్ట్రాల కోర్టులు కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించాయి. కానీ పూర్తిగా తొలగించలేమన్నది గుర్తుంచు కోవాలి. అధికారులు కూడా కృత్రిమపండ్లు అమ్మే వారిపై కఠిన చర్యలు ప్రజలకు కూడా సరైన అవగాహన కల్పించాలి. ఇది ప్రభుత్వాల బాధ్యతగా భావించాలి. ఇది చూడటానికి పైకి మెత్తగా లోపల వెన్నపూస అన్నట్లు తెల్లగా లేదా బూడిద రంగులో ఉంటుంది. ఈ కార్బైడ్‌ను మామిడి కాయల మధ్యలో పెట్టి నీళ్లు చల్లితే చాలు, అగ్గి రాజుకున్నట్టు ఎసిటిలీన్ అనే వాయువు విడుదలవుతుంది. ఇది సహజంగా పండ్లు పండడానికి కారణమయ్యే ఇథిలీన్ వాయువును పోలి ఉన్నప్పటికీ, అసలు సిసలైంది కాదు, అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.

## మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మృతి కి కాప్రా ప్రెస్ క్లబ్ ఘన నివాళి



**మే 8:** ప్రజల పక్షపాతి రాజన్న మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించిన సభ్యులు. ఉప్పల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, ఉప్పల్ నియోజకవర్గం మొట్టమొదటి శాసన సభ్యులు, బండారి రాజి రెడ్డి మృతికి కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు ఘన నివాళులు అర్పించారు. ముందుగా బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు ఎంపల్లి పద్మా రెడ్డి మాట్లాడుతూ కాప్రా మున్సిపల్ చైర్మన్గా, ఉప్పల్ నియోజవర్గ ఎమ్మెల్యేగా ప్రజలకు ఎన్నో సేవలు అందించిన జననేత బండారి రాజి రెడ్డి మృతి తీరని లోటు అని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గం ను ఎంతో అభివృద్ధి పరిచి, పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ సేవలు అందించారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ కు అధ్యక్షుడు పటేల్ నరసింహులు, బెలిదె అశోక్, ఎంపల్లి పద్మా రెడ్డి, జి హరిప్రసాద్, ముఖేష్ గౌడ్, జి శ్రీనివాసరావు, వెంకట్, కీర్తి శ్రీనివాస్, యాటా రాజు, జి రోజా రాణి, వి శ్రీరామచంద్రమూర్తి, వెంకటాపురం రవి, గంగి కృష్ణ తదితరులు

## ఉత్తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా టి.నరసింహ రాజు ఎంపిక



**కుత్బుల్లాపూర్ మే 8 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజు గౌడ్:** పోలీసు అంటే ఇలా ఉండాలి అని అనేక కోణాల నుండి ప్రజల చేత మన్ననలు పొంది శభాష్ అనిపించుకున్న ఉత్తమ పోలీసు అధికారిగా బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నరసింహ రాజు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమ 10 మంది పోలీసు అధికారుల్లో బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నరసింహ రాజు ఒకరు. అయితే సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో మాత్రం బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నరసింహ రాజు మొదటి స్థానంలో నిలిచారు. మూడు కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ లో పనిచేస్తున్న ఇన్స్పెక్టర్ ల పనితీరుకు సంబంధించి రాష్ట్ర స్థాయి పోలీసు ఉన్నతాధికారులు ప్రజల నుండి క్యూ ఆర్ కోడ్, ప్రజల ఫీడ్ బ్యాక్ లను ఆయా పోలీసు స్టేషన్ ల పరిధిలో బోర్డులు ఏర్పాటు చేశారు. సంబంధిత పోలీసు స్టేషన్ అధికారుల గురించి వచ్చిన పనితీరును, ఫీడ్ బ్యాక్ లను పోలీసు ఉన్నతాధికారులు ఇటీవలే పరిశీలించారు. గత ఎనిమిది నెలల కాలంలో మూడు కమిషనరేట్ పరిధిలో బాలానగర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ టి.నరసింహ రాజు ప్రజల నుండి ఉత్తమమైన మన్ననలు పొందడంలో మొట్టమొదటి స్థానంలో నిలిచినట్లు తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయం ప్రకటించింది.

## తక్సండే ప్రియాంకకు జియోఫిజిక్స్‌లో ఓయూ డాక్టరేట్

### -పేదరికాన్ని జయించి... డాక్టరేట్ సాధించి... అందరికీ ఆదర్శంగా నిలిచిన యువతి

**తార్నాక, మే 08:** ఓ వైపు పేదరికం...మరోవైపు విద్యావిషయాల్లో ఎంతో వెనుకబడిన ప్రాంతం... అయినా ఇవేమీ ఆమె సంకల్పాన్ని కుంగదీయలేదు. ఈ పోటీ ప్రపంచంలో మనకంటూ.. ఓ స్థానాన్ని సంపాదించుకోవడం, ఆ స్థానాన్ని నిలబెట్టుకోవడం నిజంగా కత్తిమీద సామే. కానీ ఆమె ఆత్మవిశ్వాసం, దృఢసంకల్పం ఈ అడ్డంకులను అవలీలగా దాటేశాయి. అలుపెరుగని కృషి, అనితర పట్టుదల ఉంటే కొండల్ని అయినా పిండి చేయగలం...అవకాశం రావాలే గానీ అతివలు ఏదైనా అందిపుచ్చుకోగలరని%” % ప్రఖ్యాత ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి జియోఫిజిక్స్‌లో పీహెచ్‌డీ పట్టా సాధించి మరోసారి రుజువు చేశారు తక్సాండే ప్రియాంక. "సుద్ద వాగు బేసిన్‌లో జలాశయం– సంభావ్య మండలాల మూల్యాంకనం – తెలంగాణలోని నిర్మల్ జిల్లా భైంసా ప్రాంతంలో భౌగోళిక, భౌగోళిక ఎలక్ట్రికల్, జియో కెమికల్ విధానాల ఆధారంగా సమగ్ర అధ్యయనం" అనే అంశం పై ప్రియాంక ప్రొఫెసర్ బి. వీరయ్య పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసుకుని, పరిశోధన పత్రాలను ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సమర్పించారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన తక్సాండే లక్ష్మణ్ రావు, గంగ కూతురైన ప్రియాంక డిగ్రీ వరకు ఆదిలాబాద్ జిల్లాలో, ఫిజిక్స్‌లో పీజీ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో పూర్తి చేశారు. ఈ తన పరిశోధన భూగర్భజల అన్వేషణకు, అలాగే నీటి సమస్య పరిష్కారానికి ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా ప్రియాంక తెలిపారు. తన పరిశోధనకు సహకరించిన గైడ్ ప్రొఫెసర్ వీరయ్య సహకారం మరిచిపోలేనిదని, ఆయన సహాయ సహకారాల వల్లే తాను ఈ పీహెడీ పట్టా సాధించగలిగానని, ఇంతటి సహకారాన్ని అందించిన ప్రొఫెసర్ బి. వీరయ్యకు ప్రియాంక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగా పిత, స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు తన ఈ డాక్టరేట్‌ను అంకితం ఇస్తున్నట్లు ప్రియాంక స్పష్టం చేశారు. ఈ పరిశోధనలో పూర్తిగా అండగా నిలిచిన తన తల్లిదండ్రులు లక్ష్మణ్‌రావు–గంగా, తన సోదరుడు క్రాంతికుమార్, సోదరి సంగీతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పాటునందించి, వెన్నుదన్నుగా నిలిచిన తన కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులందరికీ, అదేవిధంగా తన ఈ ప్రయాణంలో ఎంతో అండగా నిలిచిన డాక్టర్ లింగస్వామికి ఈ సందర్భంగా ప్రియాంక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్









**కుత్బుల్లాపూర్ మే 8 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమినీ నాగరాజ్ గౌడ్** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన చౌదరి కృష్ణవేణి కి రూ.49,00/-, వెలుగలా పుష్పమ్మ కు రూ.60,000/-, ఈరప్ప వంచల్ రూ.60,000/-, వల్లపు రేణుక రూ.60,000/-,60,000/- ల చెక్కులు పంపిణి చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని పలు ఆహ్వానాలు వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. సి ఎం సహాయనిధి పేద, మధ్యతరగతి ప్రజలకు కొండంత అండగా మారిందాన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యం అందుతుం దన్నారు. పేద,మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రలో మెరుగైన వైద్యం నిమిత్తం కాంగ్రెస్ ప్రభుత్వం %నూాజ% ను అందజేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## జర్నలిస్టులకు టీడబ్ల్యూజేఎఫ్ అండగా ఉంటుంది






### - సంఘాన్ని బలోపేతం చేయండి
### - రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

**కుత్బుల్లాపూర్ మే 08: తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజు గౌడ్** రాష్ట్రంలోని జర్నలిస్టులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్( టీడబ్ల్యూజేఎఫ్) సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి సభ్యత్వం పొందడం ద్వారా సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం సిద్దిపేటలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సూర్య దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సత్తు మహిపాల్ రెడ్డి తో పాటు వివిధ ప్రాంతాల సూర్య దినపత్రిక రిపోర్టర్లు, ఇతర జర్నలిస్టులు ఫెడరేషన్ చేరారు. వీరందరికి రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు ప్రభుత్వం మారినా సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని ధ్వజమెత్తారు. జర్నలిస్టులంతా ఏకమై రాబోయే రోజుల్లో సమస్యలపై బలమైన పోరాటం చేయడానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ లో చేరిన జర్నలిస్టులను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇన్ చార్జి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా టీడబ్ల్యూజేఎఫ్ బలంగా ఉందని, ఇతర జిల్లాలకు ధీటుగా సిద్దిపేట జిల్లాలో బలపడేందుకు సభ్యత్వం పెంచాలని కోరారు. ఈ నెలాఖరులో సభ్యత్వం పూర్తి చేసి జిల్లా మహాసభకు సిద్ధం కావాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు వరయోగుల మురళీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కుడితాడు బాపురావు, జిల్లా కార్యదర్శి మేకల ఎల్లయ్య, జర్నలిస్టులు కొమురయ్య, లింగం, రవి, ఐలేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తూ ప్రజాధనం వృధా చేస్తున్న నిజాంపేట కార్పొరేషన్ అధికారులు







**కుత్బుల్లాపూర్ మే 8 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమినీ నాగరాజు గౌడ్** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేటలోని బొడ్రాయి వద్ద నుండి వాటర్ ట్యాంక్ వరకి డ్రైనేజీ పనులను నిమిత్తం దాదాపు కోటి పది లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులు ప్రారంభించిన సదర్ కాంట్రాక్టర్ బొడ్రాయి వద్ద నుండి బండారి లేఔట్ సమీపం వరకు తవ్వకాలు జరిపి పైప్ లైన్ కూడా వేయడం జరిగింది కానీ బండారి లేఅవుట్ కు వచ్చేసరికి స్థానిక వాటర్ వర్క్స్ ఆఫీస్ నుండి బండారి లేఅవుట్ కి మంచినీటి సరఫరా చేసే పైపులైను ఉందని గ్రహించిన సంబంధిత కాంట్రాక్టర్ అక్కడినుండి మంజీరా పైప్ లైన్ ఉన్నదని నాకు తెలియదని పనులను మధ్యలోనే నిలిపివేయడం ఆ తర్వాత పనులు పూర్తికాకుండానే కార్పొరేషన్ అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ కి బిల్లులను కూడా రిలీజ్ చేయడం జరిగిందని తెలుస్తుంది ఈ విషయాన్ని కార్పొరేషన్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ దృష్టికి తీసుకువెళ్లగా మాకు అక్కడ మంజీరా పైప్ లైన్ ఉందని తెలియకపోవడం ద్వారా జరిగిన పొరపాటని దాటి వేయడం జరుగుతుందని ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారుల పొరపాటు వలన ప్రజాధనం వృధా కావడమే కాకుండా ప్రజలు గత ఐదు నెలల నుండి అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ముందుచూపుతో వ్యవహరించని అలాంటి అధికారులను గుర్తించి వారి దగ్గర నుండి డబ్బులను వెంటనే రికవరీ చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలని ప్రజల తరఫున భారతీయ జనతా పార్టీ నిజాంపేట అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ డిమాండ్ చేశారు.

# హైడ్రా అంటే కబ్జాదారుల వెన్నులో వణుకు పుట్టాలి

**- పేదల పట్ల సానుభూతి... పెద్దల పట్ల కఠినంగా ఉండాలి**

**- హైడ్రా పోలీసు స్టేషన్ ప్రారంభంలో సీఎం దిశానిర్దేశం**



**హైదరాబాద్, మే 08:** హైడ్రా పేరు చెప్పగానే కబ్జాదారులకు వెన్నులో వణుకు పుట్టాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి గారు అన్నారు. చెరువులు, నాలాలు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు అనే తేడా లేకుండా.. ఖాళీ జాగా కనిపిస్తే కబ్జా చేసేద్దామనే ఆలోచన చేసిన వారికి హైడ్రా ఉందనే భయం ఉండాలని అన్నారు. కబ్జా చేసిన వారు ధనికులు, ఆక్రమణదారుల పట్ల కఠినంగా వ్యవహరించి.. పేదల పట్ల సానుభూతితో పని చేయాలని హైడ్రాకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గురువారం హైడ్రా పోలీసు స్టేషన్ ను ప్రారంభించారు. అలాగే హైడ్రా వెబ్ సైట్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు. హైడ్రాకు అందుబాటులోకి వచ్చిన డీఆర్ ఎఫ్ ట్రక్కులు 21, స్కార్పియోలు 55, ద్విచక్ర వాహనాలు 37 , ఇన్నోవాలు 4, మినీ బస్సులు, ట్రూప్ కేరియర్స్ ఐదింటిని ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. పేదల అక్రమణలు తొలగించాల్సి వస్తే వారికి ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందుకు ప్రణాళికలు తయారు చేయాలని హైడ్రా అధికారులకు సూచించారు. అక్రమ నిర్మాణాలను కూలగొడితే రియల్ ఎస్టేట్ పడిపోతోందని గోల చేస్తున్నారు. 400 ఎకరాల్లో ఐటీ పార్క్ అభివృద్ధి చేద్దామని నిర్ణయించుకుంటే అడ్డుపడుతున్నారు. అభివృద్ధి చేయకూడదు, ప్రజలకు మేలు జరగకూడదు అనే ఆలోచనతో కొందరు ఉన్నారు. దావోస్ వెళ్లి 2.20 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చా.. వారికి ఇక్కడ స్థలాలు ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంది. అందుకోసమని 400 ఎకరాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే అడ్డుకుంటున్నారు.

**మూసీ ప్రక్షాళన చేయాలో లేదో ప్రజలు ఆలోచించాలి..**

" మూసీ ప్రక్షాళన, అక్రమ కట్టడాలను తొలగించాలో లేదో ప్రజలే ఆలోచించాలి. మూసీలో బతకాలని ఎవరూ కోరుకోరు.. వారికి మంచి జీవితాన్ని ఇద్దామని భావిస్తే చాలామంది అడ్డుపడుతున్నారు. పెద్దలు జూబ్లిహిల్స్, బంజారాహిల్స్, ఎర్రవల్లి, జన్వాడ ఫామ్ హౌస్‌లలో బతుకుతారు. పేదలు మాత్రం మూసీ మురుగులో అవస్థలు పడాలని ఆలోచిస్తున్నారు. మూసీ నదీ పరీవాహకాన్ని కుతుబ్‌షాహీలు, నిజాంలు ఎంతో అభివృద్ధి చేశారు. వరద ప్రమాదం నుంచి నగరాన్ని కాపాడడానికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ నిర్మించారు. నీటి కొరతతో బెంగళూరు నగరం నుంచి పెద్ద పెద్ద సంస్థలు, ప్రజలు వలసపోవాల్సిన పరిస్థితి వచ్చింది. ముంబయి, చెన్నై, ఢిల్లీలో వరద సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ప్రకృతిని కాపాడుకోకపోవడంతో ఈ దేశాన్ని పరిపాలించే ప్రధాని మంత్రి, హోంమంత్రి ఉండే దిల్లీలో సైతం వరదలు వస్తే పార్లమెంటు నుంచి పాఠశాలల వరకు సెలవులు ప్రకటించాల్సిన పరిస్థితి వచ్చింది. సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల ఈ దుస్థితి వచ్చింది. ఈ పరిస్థితి హైదరాబాద్ నగరానికి రాకూడదనే ఉద్దేశంతో విమర్శలను పట్టించుకోకుండా హైడ్రాను ఏర్పాటు చేశాం.

లండన్‌లోని థేమ్స్ రివర్ కావొచ్చు, న్యూయార్క్ – న్యూజెర్సీల మధ్య హడ్సన్ రివర్ ఇలా ప్రపంచ నగరాల్లో నదులు ఎంతో సుందరంగా ఉంటున్నాయి. గుజరాత్‌లో సబర్మతి, దిల్లీలో యమునా నది, ఉత్తర్ ప్రదేశ్‌లో గంగా నదిని పునరుద్ధరిస్తామని చెబుతున్న బీజేపీ వాళ్లు.. మూసీ నదిని పునరుద్ధరించుకుంటే వాళ్లకి వచ్చే ఇబ్బంది ఏంటని అడుగుతున్నా. గొప్పగా మనం బతకాల్సిన అవసరం లేదా.. చారిత్రక కట్టడాలను పునరుద్ధరించుకోవాల్సిన బాధ్యత లేదా " అని ప్రశ్నించారు.

**హైడ్రా అంటే కూల్చివేతలు కాదు..**

హైడ్రా అంటే కూల్చివేతలే కాదు.. చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడడం అనేది అందరూ గ్రహించాలి. హైడ్రాలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్, అసెట్ ప్రొటెక్షన్ ఉంది. వరదలు సంభవించినప్పుడు డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ప్రజలకు అండగా నిలబెడుతోంది. ధనికులు గేటెడ్ కమ్యూనిటీ పేరుతో పేదవారు తమ కాలనీల వైపు రాకుండా అడ్డుగా గోడలు కడుతున్నారు. వీటన్నిటిని పరిష్కరించడానికి హైడ్రాను ఏర్పాటు చేశాం. ప్రస్తుతం వర్షం వస్తే నిమిషాల వ్యవధిలో రోడ్ల మీద పడిన చెట్లను హైడ్రా సిబ్బంది తొలగిస్తున్నారు, నిమిషాల వ్యవధిలో కాలనీలకు కరెంట్‌ను పునరుద్ధరిస్తున్నారు. నగరంలో 940 చెరువలు ఉండగా..వాటిలో 491 చెరువుల కబ్జాకు గురయ్యాయి. పెద్ద పెద్ద కాలువలు మూసుకుపోయాయి. ఈ రోజు ట్రాఫిక్ జామ్‌లకు ఈ ఆక్రమణదారులే కారణం. ఇవాళ వాటర్ వ్యూ, లేక్ వ్యూ పేరుతో నేరుగా చెరువుల్లో బిల్డింగ్‌లు కడుతున్నారు. వాళ్ల డ్రైనేజీ తాగునీటి చెరువులో కలుపుతున్నారు. దీన్ని ఇలానే వదిలేస్తే భవిష్యత్తులో ఇంకా కబ్జాలు పెరిగిపోతాయి. వీటిని నియంత్రించి ప్రజల్ని కాపాడేందుకు హైడ్రాను ఏర్పాటు చేశాం. చెరువుల్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ఇవాళ హైడ్రా అధికారులు ప్రయత్నిస్తున్నారు.

**హైడ్రా కార్యకలాపాలను వివరించిన కమిషనర్..**

హైడ్రా ఏర్పాటు చేసిన నుంచి నేటి వరకూ చేసిన కార్యక్రమాలను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారు వివరించారు. వివిధ శాఖల సమన్వయంతో పనిచేస్తున్నామన్నారు. ఎన్నో ఏళ్లుగా అవస్థలు పడుతున్న ప్రజలకు అండగా ఉంటూ.. వారి సమస్యలు పరిష్కరిస్తున్నాం. దళితవాడకు దారి చూపినా.. కాలనీల మధ్య అడ్డుగోడలు తొలగించినా.. సామాన్యుల పక్షమే అని అనేక సంఘటలను రుజువు చేస్తున్నాయన్నారు. ఫిర్యాదులను అన్ని కోణాల్లో పరిశీలించి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని చెరువుల ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారిస్తున్నాం. నాలాల అభివృద్ధికి కూడా ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని వివరించారు. ఇప్పుడు పోలీసు స్టేషన్ ప్రారంభంతో కబ్జాల వెనుక ఉన్న సూత్రదారులను కనిపెడతామన్నారు. హైడ్రాకు పూర్తి సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆడియో విజువల్ ద్వారా హైడ్రా కార్యకలాపాలను కళ్లకు కట్టారు.

# విజయవాడలో డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్

**విజయవాడ :** విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. చెన్నై–కోల్‌కతా జాతీయ రహదారిపై డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. దీనికి సంబంధించిన డీపీఆర్ కోసం సలహా సంస్థల నుంచి దరఖాస్తులు కోరింది. గన్నవరం నుండి పీఎన్‌బీఎస్ వరకు మెట్రో మార్గం నిర్మించనున్నారు. ఈ డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ అందుబాటులోకి వస్తే విజయవాడలో ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుందని భావిస్తున్నారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి మరో ముందడుగు వేసింది. చెన్నై–కోల్‌కతా నేషనల్ హైవే 16పై రద్దీగా ఉండే ప్రాంతంలో.. డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి సిద్ధమైన సంగతి తెలిసిందే. ఈ మేరకు డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌కు సంబంధించి డీపీఆర్ తయారు చేయడానికి ఆంధ్రప్రదేశ్ మెట్రో రైలు కార్పొరేషన్ లిమిటెడ్ సలహా సంస్థల నుంచి కోరింది. నేషనల్ అథారిటీ ఆఫ్ ఇండియాతో కలిసి ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించనుంది. ఈ నెల 14 వరకు బిడ్లు దాఖలు చేయడానికి గడువు ఇచ్చారు.. అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు బిడ్లు తెరుస్తారు. మెట్రో రైలు ప్రాజెక్టు కోసం జనరల్ కన్సల్టెంట్‌ను ఎంపిక చేయడానికి కూడా టెండర్ పిలిచారు.విజయవాడలో మెట్రో రైలు ప్రాజెక్టులో భాగంగా మొదటి దశలో 38.40 కి.మీ మేర మెట్రో రైలు మార్గాన్ని నిర్మించనుంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రం ఆమోదం కోసం పంపించారు. మొదటి కారిడార్ గన్నవరం నుండి పీఎన్‌బీఎస్ వరకు, రెండవ కారిడార్ పెనమలూరు నుండి పీఎన్‌బీఎస్ వరకు నిర్మిస్తారు. ఈ మేరకు విజయవాడలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి జాతీయ రహదారుల సంస్థ మహానాడు కూడలి నుంచి నిడమానూరు వరకు భారీ ఫ్లైఓవర్ నిర్మించాలని ఆలోచన చేస్తోంది. ఇదే మార్గంలో రామవరప్పాడు నుంచి నిడమానూరు వరకు మెట్రో రైలు కూడా వెళ్లనుంది. అయితే దీని కోసం రెండు వేర్వేరు బ్రిడ్జిలు నిర్మిస్తే ఎక్కువ ఖర్చు అవుతుందని.. ఉమ్మడిగా 4.7 కి.మీ పొడవునా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మించాలని నిర్ణయించారు. అప్పుడు పైన మెట్రో రైలుకు, కింద వాహనాలు వెళ్లడానికి ఇబ్బందులు ఉండవు అంటున్నారు.ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి అయ్యే ఖర్చును లు భరిస్తాయి. ఈ డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ డీపీఆర్ తయారీ కోసం బిడ్లను ఆహ్వానించారు.. ఈమేరకు ఎంపికైన సలహా సంస్థ డీపీఆర్ తయారు చేస్తుంది. ంఖఓఖీఅఒ కార్యకలాపాల కోసం జనరల్ కన్సల్టెంట్‌ను ఎంపిక చేయడానికి టెండర్ పిలిచారు. ఎంపికైన సలహా సంస్థ నాలుగేళ్ల పాటు సేవలు అందిస్తుంది.. దీని కోసం రూ.205 కోట్లతో బిడ్లు పిలిచారు. ఈ నెల 16వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు బిడ్లు దాఖలు చేయడానికి అవకాశం ఉంది.. అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు బిడ్లను తెరుస్తారు.. ప్రీబిడ్ సమావేశాన్ని 12న నిర్వహిస్తారు. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం విజయవాడలో మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన పనుల్ని వేగవంతం చేసింది. ఇటు విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు పనుల్ని కూడా వేగవంతం చేశారు.. ఈ మేరకు బిడ్ల వరకు ముందడుగు పడింది.



# ఉపాధి హామీపై తెలుగు రాష్ట్రాలు కీలక నిర్ణయాలు




**విజయవాడ :** ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకం శ్రామికుల పరిహారం, సిబ్బంది వేతనాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. ఏపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న శ్రామికులు పనిప్రదేశాల్లో చనిపోతే వారికి చెల్లించే ఎక్స్ గ్రేషియాను రూ.50 వేల నుంచి రూ.2 లక్షలకు పెంచింది. ఈ మేరకు ఏపీ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీచేసింది.పని ప్రదేశాల్లో గాయపడి శాశ్వత వైకల్యం చెందితే పరిహారాన్ని రూ.1 లక్షకు పెంచారు. గాయపడటం ద్వారా పూర్తిగా మంచానపడితే రూ.2 లక్షల పరిహారం అందిస్తారు. పని ప్రదేశాల్లో 'ఆరేళ్ల లోపు పిల్లలు గాయపడి వికలాంగులైతే పరిహారం రూ. లక్షకు పెంచుతూ సవరణ జీవో జారీ చేశారు.తెలంగాణలో ఉపాధి హామీ పథకం సిబ్బందికి పెండింగ్ లో ఉన్న వేతనాలపై ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నాలుగు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపీవోలతో సహా మొత్తం 3,200 మందికి ప్రభుత్వం తీపికబురు చెప్పింది.తెలంగాణ ప్రభుత్వం ఉపాధి హామీ సిబ్బంది వేతనాలు రూ.62 కోట్లు విడుదల చేసింది. ఈ నిధుల ద్వారా పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాలను చెల్లించనున్నారు.నాలుగు నెలలకు ఇబ్బందులు పడుతున్న సిబ్బందికి వేతనాలు చెల్లింపు ఊరటనిచ్చింది. ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా అమలు చేయాలంటే సిబ్బందికి సకాలంలో వేతనాల చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని గత కొద్ది రోజులుగా ఉపాధి హామీ సిబ్బంది నిరసనకు దిగారు. దీనిపై స్పందించిన తెలంగాణ సర్కార్ ఇవాళ నాలుగు నెలల పెండింగ్ బకాయిలను విడుదల చేసింది.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలుచేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ స్థాయిలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం రాష్ట్రస్థాయిలోనే విజిలెన్స్ కమిటీలు ఉన్నాయి. తొలిసారి గ్రామస్థాయిలో ఈ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఇటీవల కలెక్టర్లను ఆదేశించింది. ఈ మేరకు కలెక్టర్లు ఉత్తర్వులు జారీచేశారుఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ నివేదికలపై సమీక్ష జరిపి అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. ఉపాధి పనుల్లో పలుచోట్ల నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం, ఈ ఆర్థిక సంవత్సరం పనిదినాల సంఖ్యను 6.5 కోట్లకు తగ్గించింది. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలుచేసేందుకు గ్రామస్థాయి నిఘా కమిటీల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఒక్కో గ్రామస్థాయి కమిటీలో 5గురు చొప్పున ప్రభుత్వ సిబ్బంది సభ్యులుగా ఉంటారు. పొరుగు గ్రామాల్లోని వారినే ఈ కమిటీలో సభ్యులుగా నియమిస్తారు. ఈ కమిటీలు వారానికి ఒకసారి ఉపాధి హామీ పనులను పరిశీలించి, పనుల మంజూరు, కూలీల హాజరు, చెల్లింపులపై ఆరా తీస్తారు. ఈ వివరాలను మండల పరిషత్ అధికారులకు పంపిస్తారు. మండల అధికారులు జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపుతారు. అవకతవకలు జరిగితే కలెక్టర్లు చర్యలు తీసుకుంటారు.


# నియోజకవర్గాల్లో నేతలను నిలబెట్టుకోవడం ఎలా



**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు క్యాడర్ ను రక్షించుకోవడం కంటే లీడర్లను కాపాడుకోవడం పెద్ద టాస్క్ గా మారింది. గత ప్రభుత్వ హయాంలో తాను అనుసరించిన పద్ధతులు ఇప్పుడు తనకే బెడిసి కొడతాయని ఊహించలేదు. వైసీపీ అధికారంలో ఉండగా కన్నూమిన్నూ కానరాకుండా అక్రమ కేసులు బనాయించారు. కోడెల శివప్రసాద్ మరణం నుంచి అన్ని రకాలుగా జగన్ పార్టీ నేతలను ఇబ్బంది పెట్టారు. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ధూళిపాళ్ల నరేంద్ర, దేవినేని ఉమతో పాటు చంద్రబాబు నాయుడును కూడా అరెస్ట్ చేసి జైలులో పడేశారు. అప్పట్లో ఆ కాసేపు ఆనందం అనుభవించినా దాని ఫలితం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్పష్టంగా తెలుస్తుండటంతో కొంత ఇబ్బంది పడుతున్నారు. కీలక నేతలందరిపై వరసగా కేసులు నమోదవుతున్నాయి. ఇప్పటికే వల్లభనేని వంశీని అరెస్ట్ చేశారు. పోసాని కృష్ణమురళి, నందిగం సురేష్, జోగి రమేష్ లు అరెస్ట్ అయి జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారు. ఇంకా లైన్ లో కాకాణి గోవర్ధన్ రెడ్డి ఉన్నారు. వీరితో పాటు క్యూలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్ది రెడ్డి మిధున్ రెడ్డి తో పాటు ఆర్కే రోజా, తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి ఇలా వరసగా నేతలపై కేసులు నమోదవుతున్నాయి. కాకాణి గోవర్ధన్ రెడ్డి, తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిలు అయితే పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నారు. మద్యం కేసులో పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి మెడపై కత్తి వేలాడుతుంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూ ఆక్రమణ కేసులు నమోదువుతున్నాయి. పేర్ని నానిపై కేసు నమోదయినా ఆయన జైలుకు వెళ్లకుండా ముందస్తు బెయిల్ తెచ్చుకు?నారు. ఈ నేపథ్యంలో మిగిలిన నేతలు చాలా వరకూ మౌనంగానే ఉంటున్నారు. మరో నాలుగేళ్లు కూటమి ప్రభుత్వం కేసులను తట్టుకోవడం కష్టమని భావించి నియోజకవర్గాలకు దూరంగానే ఉంటున్నారు. వీరంతా హైదరాబాద్ లోనే ఎక్కువగా మకాం పెట్టారు. కొందరు బెంగళూరుకు వెళ్లి తమ వ్యాపారాలు చూసుకుంటున్నారు. ఇక సజ్జల రామకృష్ణారెడ్డి వంటి నేతలపై కూడా భూకబ్జాల ఆరోపణలు రావడంతో ఎప్పుడైనా అదుపులోకి తీసుకునే అవకాశముందంటున్నారు. అయితే కొన్ని కేసుల్లో సజ్జల ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. ఇంకా గత వైసీపీ ప్రభుత్వంలో రెచ్చిపోయిన వారిని ఎవరినీ వదలకుండా కేసులు పెడుతుండటంతో ఆ ప్రభావం మామూలు నేతలపై కూడా పడింది. . ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నా నేతలు అందుబాటులో ఉండటం లేదు. క్యాడర్ కు సరైన డైరెక్షన్ చేసేవారు కూడా నియోజకవర్గంలో కరువయ్యారు. దీంతో వైసీపీ కీలకమైన నియోజకవర్గాల్లోనూ బలహీనంగా మారింది. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు నష్టపోయినా వారిని ఓదార్చేందుకు ఒకరిద్దరు నేతలు మినహా ఎవరూ పెద్దగా రియాక్ట్ కాకపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది. ముఖ్యంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వైసీపీ మరింతగా వీక్ అవుతుంది. ఈ పరిస్థితుల్లో తాను బయటకు వస్తే తప్ప నేతలు సెట్ అయ్యే పరిస్థితి లేదు. కానీ తాను జిల్లాల పర్యటన చేసేందుకు ఇంకా జగన్ సమయం తీసుకుంటున్నారు. దీంతో నేతలను దారిలో పెట్టడం జగన్ కు పెద్ద టాస్క్ గా మారింది. మరి చివరకు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది.

# ఎవరికి ఎర్త్... ఎవరికి బెర్త్..

**విజయవాడ :** తాజాగా మంత్రివర్గ విస్తరణలో జనసేనకు ఒక మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం చాన్స్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జనసేనకు మూడు మంత్రి పదవులు ఇచ్చింది. తాజాగా నాగబాబుకు అవకాశం ఇవ్వడం ద్వారా నాలుగో మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం మరో పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోందిఏపీలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకోనుంది. ప్రస్తుతం 10 నెలల పాలన పూర్తి చేసింది. 11వ నెలలో అడుగు పెట్టింది. ప్రస్తుతం పాలనపై పట్టు సాధించింది. ఈ నెల నుంచి కీలక సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టింది. మరోవైపు మిత్రపక్షాలకు సైతం రాజకీయంగా అవకాశం కల్పించి మరింత పట్టు సాధించాలని చూస్తోంది. జనసేనతో పాటు బిజెపికి అవకాశాలు కల్పించి ఆ రెండు పార్టీలు తమకు వెన్నుదన్నుగా నిలవాలని టిడిపి భావిస్తోంది. అందుకు తగ్గట్టుగా వ్యూహాలు రూపొందిస్తోంది. తాజాగా మంత్రివర్గ విస్తరణలో జనసేనకు ఒక మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం చాన్స్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జనసేనకు మూడు మంత్రి పదవులు ఇచ్చింది. తాజాగా నాగబాబుకు అవకాశం ఇవ్వడం ద్వారా నాలుగో మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం మరో పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.ఏపీ సీఎం గా చంద్రబాబు ఉన్నారు. డిప్యూటీ సీఎం హోదాను పవన్ కళ్యాణ్ కు కల్పించారు. మరోవైపు క్యాబినెట్లో 24 మంది మంత్రులు ఉన్నారు. ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. ఇప్పుడు తాజాగా నాగబాబుకు పదవి ఇవ్వడం ద్వారా ఆ స్థానం భర్తీ కానుంది. అయితే ఇదే సమయంలో బిజెపి నుంచి సైతం ఒక మంత్రి పదవి డిమాండ్ వచ్చింది. అందుకే బిజెపికి స్థానం కల్పించేందుకు, నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చేందుకు విస్తరణ ప్రకటన చేయనున్నారు సీఎం చంద్రబాబు. నాగబాబుకు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఆయనకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వడమే తరువాయిగా ఉంది. మరోవైపు బిజెపి సైతం మంత్రి పదవి కోరుకుంటుంది.దీంతో మంత్రివర్గ కూర్పు జటిలంగా మారింది.2024 జూన్ లో టిడిపి కూటమిఅధికారంలోకి వచ్చింది. 164 అసెంబ్లీ స్థానాలతో కూటమి అధికారంలోకి రాగలిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 11 స్థానాలకే పరిమితం అయింది. మూడు పార్టీల కూటమి అధికారంలోకి వచ్చిన తరుణంలో.. మంత్రివర్గంలో సైతం మూడు పార్టీలకు అవకాశం కల్పించాల్సిన అవసరం ఏర్పడింది. జనసేన నుంచి ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కు అవకాశం కలిగింది. బిజెపి నుంచి సత్య కుమార్ యాదవ్ కు ఛాన్స్ దక్కింది. తెలుగుదేశం పార్టీ 20 మంది మంత్రి పదవులు దక్కించుకున్నారు. క్యాబినెట్ లో ఒక మంత్రి పదవిని ఖాళీగా ఉంచారు. అదే పదవిని నాగబాబు ద్వారా భర్తీ చేయనున్నారు. మరోవైపు టిడిపికి చెందిన ముగ్గురు మంత్రులు పదవులు వదులుకుంటారని ప్రచారం నడుస్తోంది. ప్రధానంగా కోస్తా, ఉభయగోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ముగ్గురు మంత్రి పదవుల నుంచి వైదొలుగుతారని ప్రచారం జరుగుతోంది.అయితే ఈసారి మంత్రివర్గంలో చాలామంది సీనియర్లకు అవకాశం చిక్కలేదు. కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన పదిమంది వరకు క్యాబినెట్లో చోటు ఇచ్చారు. అయితే టిడిపికి చెందిన ఓ ముగ్గురు మంత్రులపై వేటుపడనున్నట్లు తెలుస్తోంది. సంబంధిత మంత్రులకు ముందుగానే చెప్పుకొచ్చారని.. ఏడాదిలో పనితీరు బాగానే ఉంటే కొనసాగిస్తామని హామీ ఇచ్చారని.. ప్రస్తుతం వారి పరిస్థితి బాగా లేకపోవడంతో మార్చే అవకాశం వచ్చిందని తెలుస్తోంది. అయితే కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న నేపథ్యంలో ఇటువంటి సాహస నిర్ణయం.. తీసుకుంటారో? లేదో? చూడాలి.



తెలంగాణ షాన్
TELANGANA SHAAN
శుక్రవారం, మే 9, 2025
Friday, May 9, 2025

# గాలి జనార్ధన రెడ్డి ఓవర్...నెక్ట్స్ ఎవరు



**హైదరాబాద్ :** ఓబులాపురం మైనింగ్ కేసులో గాలి జనార్దన్ రెడ్డికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష పడింది. 15 సంవత్సరాల సుదీర్ఘ విచారణ అనంతరం నాంపల్లి సిబిఐ కోర్టు తుది తీర్పును వెల్లడించింది. జనార్దన్ రెడ్డితో సహా ఐదుగురిని దోషులుగా నిర్ధారించింది. ఏడు సంవత్సరాల పాటు జైలు శిక్ష విధించింది. అయితే పర్యావరణానికి విఘాతం కలిగిస్తూ.. పోగేసిన సంపదతో పోలిస్తే ఇది చాలా చిన్న శిక్ష. కానీ భారత శిక్షాస్మృతి ప్రకారం ఆయనకు ఏడేళ్లు జైలు శిక్ష పడింది. ఇటీవల సిబిఐ కేసులలో తుది తీర్పు రావడం అరుదు. కానీ వ్యవస్థలను మేనేజ్ చేస్తూ వస్తున్న గాలి జనార్దన్ రెడ్డికి ఈ స్థాయిలో శిక్ష పడడం అనేది నిజంగా షాకింగ్ ఇచ్చే అంశమే. ముఖ్యంగా ఇది గాలి జనార్దన్ రెడ్డికి సన్నిహితుడిగా ఉన్న జగన్మోహన్ రెడ్డికి షాకింగ్ పరిణామమే. ఇప్పుడు అందరి చూపు జగన్మోహన్ రెడ్డి సిబిఐ కేసులపై పడింది. గాలి జనార్దన్ రెడ్డిపేరుకే కర్ణాటక బిజెపి నేత. ఆయన ఎప్పుడూ ఏపీ రాజకీయాలను ప్రభావితం చేస్తుంటారు అని ఒక పేరు ఉంది. జగన్మోహన్ రెడ్డిని తన సొంత సోదరిగా చెప్పుకుంటారు. వైయస్ రాజశేఖర్ రెడ్డిని తండ్రిగా భావిస్తారు. అయితే ఓబులాపురం మైనింగ్ కేసులు నమోదైన తరువాత గాలి జనార్దన్ రెడ్డి తనకు ఎవరో తెలియదని జగన్ తప్పించుకున్నారు. అయితే సగటు రాజకీయాలపై అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికి వారిద్దరి మధ్య ఉన్న బంధం తెలుసు. ఓబులాపురం మైనింగ్ అనుమతులు ఏ ప్రభుత్వంలో వచ్చాయి అన్న విషయం కూడా అందరికీ విధితమే. జనార్దన్ రెడ్డి తనకు ఎవరు తెలియదు అన్నంత మాత్రాన ప్రజలు నమ్మే స్థితిలో మాత్రం లేరు. వాస్తవానికి 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలవకపోతే.. గాలి జనార్దన్ రెడ్డితో కలిసి పొలిటికల్ ప్లాన్ చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అప్పటికే గాలి బ్రదర్స్ యువజన, శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీని పెట్టారు. తేడా వస్తే గ్రేటర్ రాయలసీమ ఉద్యమం చేసి.. బళ్లారి ని కూడా కలిపి సొంత రాష్ట్రంగా ఏర్పాటు చేయించాలని ప్లాన్ చేశారు. అయితే 2019లో బిజెపి అజేయమైన శక్తిగా మారింది. కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. అందుకే గాలి జనార్దన్ రెడ్డి తన పార్టీని బిజెపిలో విలీనం చేశారు. మళ్లీ పార్టీ పెట్టారు. మరోసారి కూడా బిజెపిలోనే విలీనం చేశారు. అయితే ఇప్పుడు బిజెపిలో ఉన్నా.. గాలి జనార్దన్ రెడ్డికి మాత్రం అక్రమ మైనింగ్ కేసులో శిక్ష పడడం జగన్మోహన్ రెడ్డి లాంటి వారికి ఆందోళన కలిగిస్తోంది2011లో అక్రమాస్తుల కేసుల్లో అరెస్ట్ అయ్యారు జగన్మోహన్ రెడ్డి. అదే సమయంలో ఓబులాపురం మైనింగ్ కేసులో గాలి జనార్దన్ రెడ్డిని కూడా అరెస్టు చేశారు. అత్యంత క్లిష్టమైన కేసుగా సిబిఐ అభివర్ణించింది. వ్యవస్థలను మేనేజ్ చేసుకుని ఎన్ని రకాల ప్రలోభాలు పెట్టినా చివరకు గాలి జనార్దన్ రెడ్డికి శిక్ష తప్పలేదు. ఇప్పుడు జగన్మోహన రెడ్డి అక్రమాస్తుల కేసులో అన్ని కళ్ళు ఎదుట కనిపిస్తున్నాయి. పైగా రాజకీయ ప్రత్యర్థులు స్ట్రాంగ్ అయ్యారు. వారికి కేంద్రం అండదండలు ఉన్నాయి. కచ్చితంగా గాలి జనార్దన్ రెడ్డి కేసును పరిగణలోకి తీసుకుంటే మాత్రం.. జగన్మోహన్ రెడ్డికి శిక్ష పడడం ఖాయమని తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# మిస్ వరల్డ్ పోటీలకు అంతా సిద్ధం



పదవ తేదీ సాయంత్రం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు అధికారికంగా ప్రారంభం మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి సమయం దగ్గర పడింది. పదవ తేదీసాయంత్రం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు అధికారికంగా మొదలవుతాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం విస్తృత స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఎయిర్ పోర్టుతో సహా హైదరాబాద్ నగరాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోంది. ఈ ఏర్పాట్లన్నీ దాదాపు తుదిదశకు చేరుకున్నాయి. ప్రపంచం నలుమూలల నుంచి ఇప్పటికే 95 దేశాలకు చెందిన మిస్ వరల్డ్ పోటీ దారులు హైదరాబాద్ చేరుకున్నారు. మరికొంత మంది ప్రతినిధులు వివిధ దేశాల నుంచి రానున్న రెండు రోజుల్లో వస్తారని మిస్ వరల్డ్ నిర్వాహకులు తెలిపారు. వీరికి తోడు 28 మంది మిస్ వరల్డ్ సంస్థ నుంచి నిర్వహణ ప్రతినిధులు, 17 మంది సహాయకులు వచ్చారు. గత వారం రోజులుగా వస్తున్నఅతిధులు అందరినీ తెలం సాంప్రదాయాలకు అనుగుణంగా స్వాగతం పలుకుతూ ఏర్పాట్లను టూరిజం శాఖ కల్పించింది. విదేశీ ప్రతినిధు ట్రిడెంట్ హోటల్ దగ్గర పోలీసులు భారీ భద్రత కల్పిం రేపు ఈ కంటెస్టంట్లు రిహార్సల్స్ కార్యక్రమాల్లో పోటీదారులను వివిధ గ్రూపులుగా ఏర్పాటు చేసి వారు కార్యక్రమాల బ్రీఫింగ్ నిర్వాహకులు చేస్తున్నారు. వివిధ దే కంటెస్టంట్లు విభిన్న కార్యక్రమాలు, తెలంగాణలో ఉ పర్యాటక ప్రదేశాల సందర్శనలో పాల్గొంటారు. అలాగే నివారణ, మహిళలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను కూడా మిస్ వరల్డ్ కంటెస్ట్ లో భాగంగా చేపడుతున్నారు. ఏర్పాట్లపై ఇప్పటకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఉన్నతాధికారులతో సమీక్షించారు. అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. ప్రకృతి, పర్యావరణ పరంగా అన్నిహంగులు ఉన్నా, తెలంగాణ ఆరంగంలో వెనుకబడిందని, ఇకపై తెలంగాణ జరూర్ ఆనా (తప్పకుండా తెలంగాణ




ప్రపంచవ్యాప్తం రంగం పెరగటం, రుగుపడతాయని ఈవెంట్ గురించి ల ప్రధాన ఏర్పోర్ ల్లో ఈ నెలాఖరు రిమిత సంఖ్యలో రులు ఏర్పాట్లు (ష్ట్రబిబిజూబ:// బినీబీతీతిబఎ. బివశ్రీజీనిణజీనిజీ. ణనీల. తిని/వలవనిబిబ-బతినిణశ్రీవ/ ఎతిబబ-లినీతీశ్రీట-వలవనిబి) చేసుకున్న వారికి ఐదు కేంద్రాల్లో వేయి మందికి చొప్పున మొత్తం ఐదువేల మందికి మిస్ వరల్డ్ పోటీలను వీక్షించే అవకాశం కల్పించాలని భావిస్తున్నారు.

# ఆపరేషన్ సింధూర్... కంటిన్యూ....




**న్యూఢిల్లీ :** ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పాకిస్తాన్‌కు భారతదేశం ఇచ్చిన సందేశం కేవలం ప్రారంభం మాత్రమే. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా పాకిస్తాన్, పీఓకేలో ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా భారత సైన్యం ప్రదర్శించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమైంది. ఈ దాడిలో దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ దాడితో పాకిస్తాన్గ్రాబ్భాంతికి గురైంది. అయితే, మిషన్ ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని భారత సైన్యం తెలిపింది. దీని వల్ల పాకిస్తాన్ పై పొంచి ఉన్న ప్రమాదం ఇంకా తప్పలేదని స్పష్టమవుతోంది. ఎందుకంటే ఆపరేషన్ సింధూర్ 2.0 లో ఏదైనా జరగవచ్చు. ఉగ్రవాదాన్ని ఆశ్రయించే వారికి ఎలాంటి ఉపశమనం లేదని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ దాడి తర్వాత పాకిస్తాన్‌లో భయాందోళనలు నెలకొన్నాయి. పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్ దీనిని యుద్ధ చర్యగా అభివర్ణించారు. అయితే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఇప్పటికీ మౌనంగా ఉన్నారు. భారతదేశం ఈ చర్య ద్వారా, పాకిస్తాన్ రాజకీయ, సైనిక నాయకత్వంపై ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తుంది. భారతదేశం ఇప్పుడు కేవలం రక్షణ విధానంపైనే కాకుండా దాడి వ్యూహంపై కూడా పనిచేస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. పహల్గామ్‌కు ప్రతిస్పందనగా మొదట ఉరి, తరువాత పుల్వామా, తరువాత బాలకోట్, ఇప్పుడు ఆపరేషన్ సింధూర్. ఇదంతా భారతదేశం మారిన సైనిక ఆలోచనను ప్రతిబింబిస్తుంది. ఇప్పుడు పాకిస్తాన్ అర్థం చేసుకోవాలి, ఉగ్రవాద కర్మాగారం తన నేల నుండి పనిచేయలేమని, దానిని పనిచేయడానికి అనుమతిస్తే ఫలితం కేవలం ఖండించడం మాత్రమే కాదు, బలమైన సైనిక ప్రతిస్పందన కూడా అవుతుంది. ఈసారి పాకిస్తాన్‌ను ఒంటరి చేసే వరకు అంగీకరించబోమని భారతదేశం పూర్తి మూడ్‌లో ఉంది. అదే సమయంలో, బలూచ్‌లు పాకిస్తాన్ ప్రభుత్వంతో ఏమాత్రం సంతోషంగా లేరు. ఇది మాత్రమే కాదు, అక్కడి స్థానిక పోలీసులు కూడా ప్రభుత్వం, సైన్యం చర్యల పట్ల అసంతృప్తిగా ఉన్నారు. అటువంటి పరిస్థితిలో, పాకిస్తాన్ భూభాగాన్ని రెండు భాగాలుగా విభజించడానికి భారతదేశానికి ఇది ఒక సువర్ణావకాశం. ఏదైనా దేశం భారతదేశం వైపు కళ్ళు ఎత్తడానికి ధైర్యం చేస్తే, భారత సైన్యంలోని ప్రతి సైనికుడు మహాకాళుడి ఉగ్ర రూపాన్ని స్వీకరించడం ద్వారా దాని స్వంత భాషలో దానికి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడనే బలమైన సందేశాన్ని ఇది ప్రపంచానికి పంపుతుంది. బలూచిస్తాన్ పాకిస్తాన్‌కు చాలారోజులుగా కొరకరాని కొయ్యగా మారింది. దానిని ప్రపంచ దృష్టి నుండి దాచిపెడుతుంది. అయితే, ఆపరేషన్ సింధూర్ 2.0 లో, పాకిస్తాన్‌ను ఒకదానికొకటి వేరు చేయడం ద్వారా ఈ బాధాకరమైన అంశాన్ని పరిష్కరించడానికి భారతదేశం సిద్ధంగా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ 2.0 లో 1971 యుద్ధం మాదిరిగానే బలూచిస్తాన్‌ను వేరు చేయడానికి భారతదేశం ప్రణాళిక వేయవచ్చు. దీని వలన ప్రపంచం మొత్తం భారతదేశం శక్తిని గుర్తిస్తుంది. పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తున్న చైనా, టర్కీ వంటి దేశాలు కూడా పూర్తిగా మౌనంగా ఉండిపోయాయి. కాబట్టి పాకిస్థాన్ ప్రజలకు ఈ విషయాన్ని గ్రహించడం చాలా ముఖ్యం.

# నకిలీ విత్తనాల రవాణా విక్రయాలపై ప్రత్యేక నిఘా

## -పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



**సిద్దిపేట :** నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీస్ కమిషనరేట్ లో టాస్క్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్షనకిలీ విత్తనాలతో రైతులను మోసం చేయాలని చూస్తే సహించం. నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేస్తామనిపోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అన్నారు..ధనార్జనే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నకిలీ విత్తనాలు, కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలు అని చెప్పి రైతులకు అమ్మడం తీరా అవి సరైన దిగుబడి రాక రైతులు నష్టపోతున్నారు. రైతులు నకిలీ, కల్తీ విత్తన ముఠాల బారిన పడకుండా మేలు రకం విత్తనాలు విక్రయించే విధంగా నకిలీ, కల్తీ విత్తనాలు స్మగ్లింగ్ పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. వారిని అరికట్టడం లో భాగంగా వ్యవసాయశాఖ, టాస్క్ ఫోర్స్, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ బృందాలు రైతులను మోసం చేసే, నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించి వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సిద్దిపేట జిల్లా పరిధిలో విత్తన, ఎరువుల దుకాణాలను, గోడౌన్లను ఆకస్మికంగా తనిఖీలు, అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్షలకు పంపించడం, రవాణా వాహనాలను కూడా ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుంది. లైసెన్స్ లు లేకుండా వ్యాపారం చేసే వారిపై, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాల జారీ చేయడం జరిగింది. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణాను జరిగే ప్రాంతాలు, మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడంతోపాటు నకిలీ, కల్తీ విత్తనాల అక్రమ రవాణాను, సరఫరా నిరోధించేందుకు ఇన్‌ఫార్మర్ వ్యవస్థను పటిష్టం చేయడం జరిగిందిని నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేయడానికి వెనుకడుగు వేయమని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు కలిగి ఉన్న రైతులకు అమ్మడానికి ఎవరైనా ప్రయత్నించిన వెంటనే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# ఉగ్రవాదులతో పాకిస్తాన్ ఆర్మీ...

# ఇంత కంటే ఏం కావాలంటున్న భారత్



**న్యూఢిల్లీ :** పంచ దేశాల్లారా ఇదిగో సాక్ష్యం.. పాకిస్తాన్‌లో సైన్యానికి, టెర్రరిస్టులకు మధ్య ఎలాంటి తేడా లేదనడానికి ఇదో ప్రత్యక్ష నిదర్శనం. ఇటీవల వెలుగులోకి వచ్చిన ఒక వీడియోలో పాకిస్తాన్ ఆర్మీకి చెందిన ఉన్నతాధికారులు బహిరంగంగా టెర్రరిస్టుల అంత్యక్రియల్లో పాల్గొనడం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ దృశ్యం పాకిస్తాన్ నిజ స్వరూపాన్ని ప్రపంచానికి చాటి చెబుతోంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ అసలు ముఖం మరోసారి బయటపడింది. పాకిస్తాన్ ఆర్మీకి చెందిన యూనిఫామ్ ధరించిన అధికారులు, టెర్రరిస్టుల అంతిమ యాత్రలో గౌరవంగా నిలబడి ఉండడం, వారి అంత్యక్రియల కార్యక్రమాలలో పాల్గొనడం స్పష్టంగా కనిపిస్తోంది. ఇది కేవలం సాధారణ సైనికులు పాల్గొనడం కాదు, ఉన్నత స్థాయి అధికారులు కూడా ఉగ్రవాదులకు సెల్యూట్ చేస్తూ వారి మృతికి సంతాపం తెలుపుతున్నట్లు కనిపిస్తోంది. టెర్రరిస్టులకు పాకిస్తాన్ ఆర్మీ బహిరంగంగా మద్దతు తెలుపుతున్న ఈ దృశ్యం, అంతర్జాతీయ సమాజానికి ఒక హెచ్చరిక లాంటింది. ఉగ్రవాదంపై పోరాడుతున్నామని ప్రపంచానికి చెబుతున్న పాకిస్తాన్, వాస్తవానికి ఉగ్రవాదులను ప్రోత్సహిస్తోందని ఈ వీడియో స్పష్టం చేస్తోంది. ఇలాంటి ఘటనలు ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా పాకిస్తాన్ ఆర్మీ టెర్రరిస్టులకు ఆశ్రయం కల్పిస్తున్నట్లు, వారికి ట్రైనింగ్ ఇస్తున్నట్లు అనేక నివేదికలు వెలువడ్డాయి. అంతర్జాతీయ వేదికలపై ఉగ్రవాదంపై పోరాటం గురించి మాట్లాడే పాకిస్తాన్, తెర వెనుక ఉగ్రవాదులకు అన్ని విధాలా సహాయం చేస్తూ వస్తోంది. ఈ వీడియోతో ఆ వాదనలకు మరింత బలం చేకూరినట్లయింది. భారత్ ఎప్పటినుంచో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపిస్తోంది. సరిహద్దుల్లో చొరబాట్లు, దాడులు చేయిస్తుంది పాకిస్తాన్ ఆర్మీ శిక్షణ పొందిన టెర్రరిస్టులే అని అనేక సార్లు ప్రూఫ్ లతో సహా తెలిపింది. ఇప్పుడు ఈ వీడియో భారత వాదనలకు మరింత బలం చేకూరుస్తోంది. పాకిస్తాన్ ఆర్మీ, టెర్రరిస్టులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ వీడియో కళ్లకు కట్టినట్లు చూపిస్తోంది.

# కూలిన హెలికాప్టర్..నలుగురు దుర్మరణం

**డెహ్రాడూన్ :** చార్‌ధామ్ యాత్ర కోసం బయల్దేరిన హెలికాప్టర్ కూలిపోయింది. ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశి జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో నలుగురు సజీవదహనమయ్యారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని తెలిసింది. ఈ మేరకు గర్వాల్ డివిజనల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే ప్రమాదాన్ని ధృవీకరించారు. ఉత్తరకాశి జిల్లాలోని గంగానిలో ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు, పరిపాలన, ఔఆఖీఈ-ాఆఖీఈ బృందాలు సంయుక్తంగా సహాయక చర్యలను చేపట్టాయి. ప్రమాద స్థలంలో మృతదేహాలను స్వాదీనం చేసుకుని పోస్ట్ మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్చారు. హెలికాప్టర్ ముక్కలు, ముక్కలుగా పేలిపోయింది. ఆ హెలికాప్టర్ ప్రైవేట్ కంపెనీ ఏరో ట్రింక్ కు చెందినదిగా తెలిసింది. ఏడుగురు ప్రయాణికులతో వెళుతుండగా ప్రమాదానికి గురైంది. ఉత్తరకాశీ జిల్లాలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి విచారం వ్యక్తం చేశారు. ఆయన తన చీ హ్యాండిల్ ద్వారా ట్వీట్ చేస్తూ, ాఆఖీఈ, జిల్లా పరిపాలన బృందాలు వెంటనే సహాయక చర్యల కోసం సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. గాయపడిన వారికి సరైన చికిత్స సదుపాయాలను అందించాలని, ప్రమాదంపై పూర్తి దర్యాప్తు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు

# ఎపిని ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్ గా మార్చేందుకు ప్రజా ప్రభుత్వం బాటలు

## -మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు జైత్రయాత్ర కొనసాగుతుంది

**తిరుపతి:** రాష్ట్రంలో సృష్టించబడే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్ ను ఎలక్ట్రానిక్ పవర్ హౌస్ గా మార్చేందుకు బాటలు వేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. అంతర్జాతీయస్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్ జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్ కు లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... మేం ఈరోజు ఎల్ జి యూనిట్ కు మాత్రమే కాదు - ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు ప్రారంభం కంటే పెద్దది. ఇది మన రాష్ట్రంతోపాటు భారతదేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. ఆవిష్కరణ పెట్టుబడిని కలిసే చోట, భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది. ?5,000 కోట్లకు పైగా పెట్టుబడితో ఒఉ ఎలక్ట్రానిక్స్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయి తయారీ యూనిట్‌ను తీసుకురావడమే గాక ఎపిని పెట్టుబడుల గమ్యస్థానంగా ప్రపంచ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తోంది. మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా ఎల్ జి శ్రీసిటీ యూనిట్ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు... ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై చంద్రబాబునాయుడు గారి నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. మేము సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడంమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నాం. శ్రీసిటీలో ఒఉ ఎలక్ట్రానిక్స్ అత్యాధునిక తయారీ కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా మీ ముందుకు రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఒఉ ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హాంగ్ జు జియోన్, ఒఉ, దాని విక్రేత కంపెనీల నాయకత్వ బృందాలు, భాగస్వాములందరికీ నేను హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నాను. మేము రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం!ఒఉ ఫ్యాక్టరీ అధునాతన గృహోపకరణాలైన రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు స్మార్ట్, ఇంధన -సమర్థవంతమైన సాంకేతికతతో ఉత్పత్తులను అందిస్తుంది. ఒక స్మార్ట్ ఫ్యాక్టరీ, ఒక స్మార్ట్ రాష్ట్రం, ఒక స్మార్ట్ దేశం యొక్క సరికొత్త ప్రయాణం ఈరోజు ప్రారంభమవుతుంది. ఇది కేవలం తయారీ గురించి కాదు?ఇది జీవన భవిష్యత్తును రూపొందించడం గురించి. ఇది ఉద్యోగాలను సృష్టించడం, మన యువతకు సాధికారత కల్పించడం, జీవితాలను మార్చడం గురించి. మేము కేవలం కర్మాగారాలను నిర్మించడం లేదు; మేము రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం. ఎల్ జి ప్రధాన యూనిట్ దాదాపు 1,500 ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఒఉ ముఖ్య విక్రేతలు అదనంగా ?839 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా మరో 690 కి పైగా ఉపాధి అవకాశాలను కల్పిస్తారు. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన భారీ ప్రభావాన్ని చూపుతుంది. ఇది కంపెనీకి ఒక కొత్త ఆవిష్కరణ కంటే ఆంధ్రప్రదేశ్ యువతకు కలల సాకార క్షణం. ఒఉ సప్లయ్ చైన్ ను మరింత బలోపేతం చేయడమేగాక దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించే హైటెక్ యూనిట్. ఎల్ జి నాలుగు కీలక విక్రేత భాగస్వాములైన ఎకోరియా, కురోడా ఎలక్ట్రిక్, హేంగ్ సంగ్ ఇండియా, క్యుంగ్‌సంగ్ ప్రెసిషన్ అండ్ టేసంగ్ ఎలక్ట్రానిక్స్ భాగస్వామ్య శక్తి పురోగతికి పాస్‌పోర్ట్ లాంటివి.

Edited, Published and Owned by **Ramancharla Srikanth** & Printed by **V. Raj Kumar** at **RK PRINTERS**, # 1-7-210/2, Kamala Nagar, Opp ECIL Bus Stop, ECIL, Hyderabad, Telangana - 500062 & Published from Sri Lakshmi Narsimha Colony, Flat No.106. Balaji Nagar, Kapra, Medchal Dist., Telangana - 500087. **RNI No.: TELTEL/2023/90269**. Editor: **RAMANCHARLA SRIKANTH**, Mob: **9963708331**, Email: telanganashaan331@gmail.com